[Total No. of Pages : 4

# UGT - SO101

**B.A./B.Sc./B.Com.(Genl.)/B.Com.(CAS)/B.B.A./B.C.A.**
**DEGREE EXAMINATION, DECEMBER - 2023**
**MODERN INDIAN LANGUAGE TELUGU**
**General Telugu**
**Sahiti Sourabham**
**(Semester - I) (CBCS Pattern) (Regular)**
**(w.e.f. 2023-2024 Admitted Batch)**

**Time : 3 Hours** **Max. Marks : 75**

---

## SECTION - A

I. క్రింది పద్యాలలో ఒక దానికి ప్రతి పదార్థ తాత్పర్యాన్ని వ్రాయండి. (8)

అ) కడుఁ జనువాఁడునై పురుషకారియు దక్షుడునైనమంత్రి పెం
పడరఁగ రాజపుత్రుల మహాధనవంతులఁ జేసి వారితో
నొడఁబడి పక్ష మేర్పడఁగ నుండఁడుఁగా, ధన మెట్టి వారికిం
గడుకొని చేయకుండునె జగన్నుత గర్వము దుర్విమోహమున్.

లేదా

ఆ) చిక్కిన కాసుచేఁ దనివిఁజెందు నమాయకుఁడెల్ల కష్టముల్
బొక్కెడు బువ్వతో మరచిపోవు క్షుధానల దగ్ధమూర్తి న
ల్దిక్కులుఁ గల్గు లోకమున దిక్కరియున్న యరుంధతీ సుతుం
డొక్కఁడు జన్మమెత్తె భరతోర్వరకుం గడగొట్టు బిడ్డఁడై.

II. క్రింది పద్యాలలో ఒక దానికి పాదభంగం లేకుండా పూరించండి. (1 × 3 = 3)

అ) ఉత్తమ మధ్యమాధమ ---------- దప్పకుండగన్.

లేదా

ఆ) పూపవయస్సులో ----------- నీతివంతుడై.

[P.T.O.

III. క్రింది వానిలో నాల్గింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు వ్రాయండి. (4 × 3 = 12)

1. వార్త యందు జగము వర్తిల్లుచున్నది.
2. శత్రువునైనను సంగర రంగమునఁగాతె శరణంబనినన్
3. అవశ్యము నెగ్గొనరించు నతఁడు శక్రుండైనను.
4. ఆయుదపు దీప మల్లన నాఱిపోయె.
5. భోజనముఁ బెట్టు వానికి భుక్తి లేదు.
6. సత్య వాక్యమునకుఁ జావులేదు.

IV. క్రింది వానిలో నాల్గింటికి సమాధానాలు వ్రాయండి. (4 × 3 = 12)

1. రాజులు చేయకూడని దోషాలను తెలపండి.
2. జాషువా గబ్బిలానికి చెప్పిన హితోక్తులను తెలపండి.
3. అక్కమ్మ వృత్తాంతం.
4. సీతారామారావు స్వప్న వృత్తాంతం.
5. శివరావు.
6. మానవల్లి వారి వనపర్తి సంస్థాన జీవితం.

V. క్రింది వ్యాస రూప ప్రశ్నలలో మూడింటికి సమాధానాలు వ్రాయండి.

(3 × 8 = 24)

1. అ) ప్రజాపాలనలో రాజులు పాటించవలసిన ధర్మాలేవి?

లేదా

ఆ) గబ్బిలం కథాంశాన్ని వ్రాయండి.

2. అ) సుబ్బారాయుడు మనస్తత్వాన్ని విశ్లేషించండి.

లేదా

ఆ) సీతారామారావు జీవయాత్రను వర్ణించండి.

3. అ) కుమారసంభవం కర్తృత్వాన్ని గురించి వాదోప వాదాలను చర్చించండి.

లేదా

ఆ) వేటూరి ప్రభాకరశాస్త్రి పీఠికల గురించి వ్రాయండి.

## SECTION - B

VI. క్రింది పదాలలో నాల్గింటిని విడదీసి సంధి పేరు వ్రాయండి.

(4 × 1 = 4)

1. భరతావని
2. భార్యయేల
3. ఇల్లు సేరి
4. రాముడతడు
5. పేదరాలు
6. అక్కన్న

[P.T.O.

VII. క్రింది పదాలలో నాల్గింటికి విగ్రహ వాక్యం రాసి సమాసాల పేరు తెల్పండి. (4 × 1 = 4)

1. విద్యాధనం
2. తనూలత
3. వృద్ధకపోతం
4. అపూర్వం
5. గ్రహదోషం
6. అన్నదమ్ములు

VIII. క్రింది వానిలో ఒక దానికి లక్ష్య లక్షణ సమన్వయం చేయండి. (1× 4 = 4)

1. ఉపమాలంకారం
2. అర్థాంతరన్యాసం

IX. క్రింది వానిలో ఒక దానికి లక్షణాలు తెల్పి, ఉదాహరణతో సమన్వయం చేయండి. (1× 4 = 4)

1. ఉత్పలమాల
2. కందం

◀▶ ◀▶ ◀▶



Scanned with OKEN Scanner